**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 20-06-2017.**

# యాంటీ ర్యాగింగ్ పై అవగాహనా సదస్సు

విద్యా సంస్థల్లో, హాస్టళ్ళలో ర్యాగింగ్ విష సంస్కృతిని కట్టడి చేసేందుకు పోలీస్ శాఖాపరంగా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో యాంటీ ర్యాగింగ్ పై ది.20.06.2017న విజయవాడ నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపకులతో అవగాహనా సదస్సును నిర్వహించడం జరిగింది. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా చర్యలు మరియు విద్యార్ధులలో మార్పు తీసుకొచ్చి ఈ సంస్కృతిని రూపు మాపటానికి తీసుకోవల్సిన చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది.

విజయవాడ ఎప్లస్ కన్వెక్షన్ హాల్‌నందు నగరపోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాగ్ ఐ.పి.ఎస్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీ బి.లక్ష్మీకాంతం గారు, మరియు కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ వెంకటేశ్వర రావు గారు, ఎన్.టి.ఆర్ హెల్త యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ రామకృష్ణారావు గారు, వాసవీ మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి చెన్నుపాటి విధ్య గారు, విజయవాడ నగర డి.సి.పిలు శ్రీ పాలరాజు గారు, శ్రీ కాంతి రాణా టాటా గారు, శ్రీ జి.వి.జి అశోక్ కుమార్ గారు, హజరు అయినారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... ర్యాగింగ్ పాల్పడి కేసులు నమోదైన పక్షంలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు ఉద్యోగాలు కూడా రాని పరిస్థితులు ఎదురవుతాయని అలాగే విదేశాలకు వెళ్లడానికి పాస్‌పోర్టులు, వీసాలు రాకపోవడం తదితర కారణాల వలన విద్యార్ధుల భవిష్యత్తు అందకారంలో పడుతుందన్నారు. విదేశాల్లో కూడా ఉత్తమ విలువలతో కూడిన విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని ఉదహరిస్తూ, ఏ సంస్కృతి నుంచైనా చెడును వీడి మంచిని స్వీకరించాలన్నారు.

యుక్త వయసులోనే విద్యార్ధులు చెడు నడత పట్టడం లేదా మంచి మార్గాన్ని అనుసరించడం జరుగుతుందని, కాబట్టి ఆ వయస్సులో విద్యార్ధులకు తోటి వ్యక్తులను గౌరవించడం, మహిళల పట్ల సోదర భావంతో వ్యవహరించడం తదితర మంచి పనులను గురించి బోధిస్తే 90 శాతం మంది దానిని స్వీకరించే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్ధులతో ముఖ్యంగా సీనియర్ విద్యార్ధులతో ఇంటరాక్ట్ అయ్యి వారికి ర్యాగింగ్ పాల్పడితే విధించే కఠినమైన శిక్షలు, చట్టాల గురించి అవగాహన కలిగించే గురుతరమైన భాధ్యత ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు మరియు అధ్యాపకులపై ఉందన్నారు.

ర్యాగింగ్ పాల్పడే విద్యార్ధుల పట్ల విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరించాల్సిన తీరును, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను గురించి ఇక్కడకు వచ్చిన వారు వివరిస్తూ ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్ధులను వెంటనే ఆయా విద్యా సంస్థల నుండి సస్పెండ్ చేయాలని, అలా కాకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తే ర్యాగింగ్ చట్టం ప్రకారం బాధితుడు శిక్ష అనుభవించడంతో పాటు ఆయా విద్యా సంస్థలను కూడా బాధ్యులను చేసి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు.

(మిగతాది రెండవ పేజీలో...)

ర్యాగింగ్‌కు సంబంధించి ముఖ్యంగా ఈ మధ్య కాలంలో క్రొత్తగా ప్రవేశపెట్టిన నిర్భయ చట్టాల గురించి, విధించే శిక్షల గురించి సవిరంగా వివరించడం జరిగింది. ఆయా విద్యా సంస్థల్లో ర్యాగింగ్ జరిగినట్లు యాజమాన్యాల దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిచాలన్నారు. యువత ర్యాగింగ్‌కు పాల్పడి జైలుపాలయి తల్లి దండ్రులను బాధలకు గురిచేయడం శ్రేయస్కరం కాదని యువతకు హితవు చెబుతూ, ఉత్తమ జీవన ప్రమాణాలతో చదువుపై దృష్టి సారించి వృద్ధిలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.

నూతనముగా కళాశాలలు తరగతులు ప్రారంభం సందర్భంగా, విద్యార్థులకు ర్యాగింగ్ దాని వల్ల జరిలే అనర్దాలపై అవగాహన కల్పించేందుకు ఈ రోజు ర్యాగింగ్ భూతాన్న అంతమొందించి ఒక సహృధ్భవ వాతావరణాన్ని కళాశాలలో కల్పించాలని ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన విద్యాసంస్థల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్స్, అద్యాపకులకు తేలియజేయడమైనది.

నగరంలో ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే ధైర్యంగా పోలీస్ కంట్రోల్ రూం : 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4Th లయన్ యాప్ ద్వారా గాని, మరియు మహిళారక్షక్‌కు గాని సమాచారం అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.

--xx--